ఆంధ్రజ్యోతి

# బ్రెయిన్‌డెడ్.. అవయవాల దానం



శ్రీరామ్ (ఫైల్‌ఫొటో)

చెన్నై, అక్టోబరు 9 (ఆంధ్రజ్యోతి): మెదడు నిర్జీవమైన స్థితికి చేరుకున్న ఒక వ్యక్తి అవయవాలు కొన్ని ప్రాణాలు నిలబెట్టాయి. పొళిచ్చలూర్‌లోని పిళ్లయార్ కోయిల్ వీధికి చెందిన 33 ఏళ్ల కె.శ్రీరామ్ గత నెల 30వ తేదీన ప్రమాదానికి గురి కాగా, తలకు బలమైన గాయమైంది. వెంటనే అతన్ని శ్రీరామచంద్ర వైద్య కేంద్రంలో చికిత్స నిమిత్తం చేర్పించారు. తలకి చాలా తీవ్రమైన గాయం కావడంతో స్పృహలో లేని ఆ వ్యక్తికి అత్యవసర వైద్యాన్ని అందించారు. అయితే చికిత్స ఫలించక శ్రీరామ్ మెదడు నిర్జీవమైంది. అక్టోబర్ 2వ తేదీన వైద్యులు ఆ విషయాన్ని ప్రకటించారు. అనంతరం శ్రీరామ్ భార్య కుమారుడు పుట్టెడు శోకంలోను అవయవాలు దానం చేసేందుకు ముందుకు రావడంతో శ్రీరాం కాలేయం, గుండె వాల్వ్, ఇతర అవయవాలను సేకరించి భద్రపరిచారు. వాటిలో కాలేయంను సేలంకు చెందిన ఒక వెటర్నరీ వైద్యుడుకి ఎస్ఆర్ఎంసీ డాక్టర్ మహ్మద్ రేలా నేతృత్వంలో వైద్య బృందం గత 3వ తేదీన అవయవమార్పిడి చేశారు. కాగా, శ్రీరామ్ తరచూ రక్తదానం చేయడంతోపాటు గతంలోనే నేత్ర దానం చేశారు.